క్లుప్తంగా

ఘనంగా అన్నమయ్య జయంతి



తిరువీధి నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలో కలెక్టర్ బంగ్లా ఎదురుగా ఉన్న శ్రీదేవీ, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయం భక్త బృందం ఆధ్వర్యంలో తాళ్లపాక అన్నమయ్య జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. అన్నమయ్య చిత్రపటంతో భజన చేస్తూ తిరువీధి నిర్వహించారు. అనంతరం స్వామికి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎం.యోగేశ్వరరావు, బెహరా నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలో హరిభక్తి ప్రచార సంఘం, పద్మావతి శ్రీనివాస సమితి ఆధ్వర్యంలో శనివారం తాళ్లపాక అన్నమాచార్యుల 615వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. నగర సంకీర్తనలో భాగంగా గోవిందనామాలు, అన్నమయ్య సంకీర్తనలు ఆలపిస్తూ ర్యాలీ చేపట్టారు. శ్రీనివాస ప్రార్థన మందిరంలో తిరుమల తిరుపతి దేవస్థానం సంగీత గాయకులు సుధాతరంగిణి నిర్వహించారు. సారిక, దివ్యల కీర్తనలు ఆకట్టుకున్నాయి.

విద్యార్థులకు వేసవి వినోదం

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలో పాండురంగవీధిలో వి.ఆర్.ఇన్‌స్టిట్యూట్‌లో కీబోర్డు, గిటార్, వోకల్ శిక్షణ ప్రారంభమైంది. వేసవిలో రెండు నెలలపాటు శిక్షణ ఇస్తున్నట్లు మాస్టర్ సీహెచ్ వెంకటరావు తెలిపారు. గిటార్, కీబోర్డులపై మక్కువ ఉన్నవారు 9390611285 నంబరును సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఉదయం, సాయంత్రం బ్యాచ్‌లు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఘనంగా రామమందిర ప్రతిష్ఠాపన

లావేరు: మండలంలోని లక్ష్మీనారాయణపురంలో నూతనంగా నిర్మించిన రామమందిరం ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో శనివారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేతో పాటు రణస్థలం జెడ్పీటీసీ టొంపల సీతారాం, ఎంపీటీసీ మహంతి చినరామునాయుడు, నాయకులు గొర్లె అప్పలనర్సునాయుడు, చింతాడ భాస్కరరావు, పిడుగు శేఖర్, చింతాడ రామదాసు, దంగుడుబియ్యపు అప్పారావు, గోపాల్ పాల్గొన్నారు.

యాదవులకు సముచిత స్థానం కల్పించాలి



మాట్లాడుతున్న గద్దిబోయిన కృష్ణయాదవ్

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): 2024 అసెంబ్లీ ఎన్నికల్లో యాదవ కులానికి చెందిన గురునాథన్నకు ఎమ్మెల్యే, ఎంపీ సీటిచ్చి యాదవులకు సముచిత స్థానం కల్పించాలని యాదవ సంక్షేమ సంఘ నాయకులు గద్దిబోయిన కృష్ణయాదవ్ కోరారు. శ్రీకాకుళం ఎన్జీవో హోమ్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని కులాలకు సమాన ప్రాతిపదికన అవకాశాలు కల్పిస్తున్నారని, అదేవిధంగా యాదవులకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పిస్తారని ఆకాంక్షిస్తున్నామన్నారు. సమావేశంలో కె.కేశవరావుయాదవ్, జి.రవికుమార్, వి.రాజులు, ఆర్.వాసుదేవరావు, డి.అప్పలరాజు, యడ్ల వెంకట్, డి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

సీసీ కాలువ పనులు ప్రారంభం



మాట్లాడుతున్న గద్దిబోయిన కృష్ణయాదవ్

ఎచ్చెర్ల క్యాంపస్: ఎస్ఎంపురం పంచాయతీ బానోజీరావుపేటలో రూ.4 లక్షల మండల పరిషత్ నిధులతో నిర్మించనున్న సీసీ కాలువ నిర్మాణ పనులను ఎంపీపీ మొదలవలస చిరంజీవి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మండల పరిషత్, ఆర్థిక సంఘం నిధులతో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణానికి ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రత్యేకాహ్వానితులు మాడుగుల మురళీధర్‌బాబా, సర్పంచ్ కోన సూర్యారావు, ఎంపీటీసీలు కింతలి ఈశ్వరరావు, కూన ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

పక్కాగా ఉపాధి నివేదికలు



మాట్లాడుతున్న విజిలెన్స్ అధికారి లవరావు

ఎచ్చెర్ల: మండలంలో ఉపాధి పనులకు సంబంధించి నివేదికలు పక్కాగా ఉండాలని డ్వామా విజిలెన్స్ అధికారి బి.లవరావు అన్నారు. శనివారం ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పనులకు జియోట్యాగ్ చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో ఏపీవో శోభారాణి, ఏవీవో టి.సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఫలితాలు 'పది'లం

- టెన్త్‌లో సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు
- పెరిగిన ఉత్తీర్ణత శాతం

శ్రీకాకుళం : శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల పరిధిలో పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. ప్రైవేటుకు దీటుగా మార్కులు సాధించారు. శ్రీకాకుళం నగర సంస్థ పరిధిలో 72 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అంధవరపు వరహానరసింహం పాఠశాల నుంచి 93 మందికి గాను 83 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎన్టీఆర్ ఎంహెచ్‌స్కూల్ నుంచి 57 మంది హాజరవ్వగా 44 మంది, అరసవల్లి పాఠశాల నుంచి 59 మందికి గానూ 41 మంది, పీఎస్ఎన్ఎంహెచ్ స్కూల్ నుంచి 38 మందికి గానూ 27 మంది, బలగ పాఠశాల నుంచి 42 మందికి గానూ 30 మంది, టీపీఎంహెచ్ స్కూల్ నుంచి 106 మందికి 76 మంది, మున్సిపల్ బాలికోన్నత పాఠశాల నుంచి 71 శాతం మంది ఉత్తీర్ణత పొందారు.

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 13 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారని హెచ్ఎం/డీవైఈఓ ఆర్.వి జయకుమారి తెలిపారు.

గార: మండలంలోని వమరవల్లి బాలిక గురుకుల పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో శతశాతం విజయాన్ని నమోదు చేసుకున్నారు. 80 మందికి గాను అందరూ ఉత్తీర్ణులయ్యారు. మండలంలోని 9 ప్రభుత్వ పాఠశాలల్లో 633 మందికి గాను 109 మంది ఫెయిలయ్యారు.

శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం రూరల్ మండల పరిధిలో 12 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఎంఈఓ జి.కృష్ణారావు తెలిపారు. పెదపాడు బాలికల అంబేద్కర్ విద్యాలయం నుంచి 79 మందికి గాను 75 మంది పాసయ్యారు. ఇప్పిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 131 మందికి 119 మంది, కిల్లిపాలెంలో 26 మందికి 22 మంది, వనంబాడులో 26 మందికి 18 మంది, పాత్రునివలసలో 61 మందికి 40 మంది, పెదగనగళ్లవానిపేటలో 34 మంది 29 మంది, పెదపాడులో 38మందికి 31 మంది, రాగోలులో 112 మందికి 96 మంది, ఎస్ఎస్‌వలసలో 50 మందికి 37 మంది, సింగుపురంలో 151 మందికి 124 మంది, వప్పంగిలో 41 మందికి 39 మంది, సింగుపురం కేజీబీవీ నుంచి 41 మందికి 39 మంది, శాస్తులపేట ఎంజేపీ స్కూల్‌లో 72 మందికి 71 మంది ఉత్తీర్ణులయ్యారు.

జి.సిగడాం: జి.సిగడాం మోడల్ పాఠశాలలో 98 మందికి 97 మంది ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 87 శాతం ఉత్తీర్ణత సాధించారు. జి.సిగడాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 129 మందికి 122 మంది పాసయ్యారు. డి.బొండపల్లిలో 87.5శాతం, డీఆర్‌వలసలో 87.5 శాతం, బాతువలో 92 శాతం, సంతవురిటి వసతి గృహంలో శతశాతం, జి.సిగడాంలో బీసీ వసతి గృహంలో 99 శాతం ఉత్తీర్ణత సాధించారు.

లావేరు: మండలంలోని కేజీబీవీలో 39 మందికి 32 మంది పాసయ్యారని ప్రిన్సిపాల్ బి.సుధ తెలిపారు. కేశవరాయునిపాలెంలో 37 మందికి 31 మంది, మెట్టవలసలో 45 మందికి 27 మంది, లావేరులో 87 మందికి 51 మంది ఉత్తీర్ణత సాధించారు.

రణస్థలం: రణస్థలం మండలంలో 959 మందికి 690 మంది పాసయ్యారని, 72 శాతం ఉత్తీర్ణత వచ్చిందని ఎంఈఓ త్రినాథరావు తెలిపారు.

ఎచ్చెర్ల: మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో 87.57 శాతం ఉత్తీర్ణత సాధించారు. 20 పాఠశాలల నుంచి 1113 మందికి గాను 1110 పరీక్షలు రాయగా 972 మంది పాసయ్యారు. ఎస్ఎంపురం ఏపీఆర్ఎస్‌లో 79 మందికి 70 మంది, కుప్పిలిలో 99 మందికి 97 మంది, ప్రభుత్వ పోలీసుక్వార్టర్స్ ఎచ్చెర్లలో 79 మందికి 70 మంది, ఏపీఎస్‌డబ్ల్యూ ఆర్ఎస్‌జీ గర్ల్స్ ఎచ్చెర్లలో 79 మందికి 70 మంది, దుప్పలవలస ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌లో 75 మందికి 63 మంది, అల్లినగరంలో 97 మందికి 80 మంది, ధర్మవరంలో 22 మందికి 19 మంది, బొంతలకోడూరులో 47 మందికి 45 మంది, కేజీబీవీ పొన్నాడలో 38 మందికి 38 మంది, ముద్దాడలో 48 మందికి 25 మంది, కేశవరావుపేటలో 56 మందికి 50 మంది, కుప్పిలిలో 55 మందికి 51 మంది, కొయ్యాంలో 97 మందికి 84 మంది, సంత సీతారాంపురంలో 34 మందికి 29 మంది, ఫరీదుపేటలో 17 మందికి 17 మంది, పొన్నాడలో 36 మందికి 33 మంది, బుడగట్లపాలెంలో 23 మందికి 22 మంది, చిలకపాలెంలో 23 మందికి 15 మంది, డి.మత్స్యలేశంలో 48 మందికి 40 మంది, కొత్తపేటలో 58 మంది 36 మంది ఉత్తీర్ణులయ్యారు.

ఎచ్చెర్ల క్యాంపస్: బొంతలకోడూరు ఉన్నత పాఠశాలలో 47 మందికి గాను 45 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిని హెచ్ఎం బి.ఆనందరావు, సర్పంచ్ పంచిరెడ్డి రాంబాబు, ఎంపీటీసీ మాగుడుల జగదీష్ అభినందించారు. ఎస్ఎంపురం ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలో 79 మందికి గాను అందరూ ప్రథమ శ్రేణితో ఉత్తీర్ణత సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు అభినందించారు.

సత్యసాయి మందిరాల్లో ఈశ్వరాంబ వర్ధంతి



రామాచార్యులను సన్మానిస్తున్న మందిర ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: సత్య సాయిబాబా మాతృమూర్తి ఈశ్వరాంబ వర్ధంతి సందర్భంగా సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.లక్ష్మణరావు ఆధ్వర్యంలో శ్రీకాకుళం పెద్ద మందిరం, బ్యాంకర్స్ కాలనీ సాయి బృందావనంలో బాలవికాస్, పలు సాంస్కృతి కార్యక్రమాలు జరిగాయి. రామాచార్యులుచే పెద్దమందిరంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, మృత్యుంజయ మంత్ర హోమం వైభవంగా నిర్వహించారు. అనంతరం రామాచార్యులను సన్మానించారు. కార్యక్రమాల్లో జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్ శ్రీ సూర రామచంద్రరావు, మందిర కన్వీనర్ కంబ మురళీకృష్ణ, మండవల్లి రవి, దోకి జనార్దనరావు, కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

జగనన్నకు అండగా నిలుద్దాం



వేణుగోపాలపురంలో పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

లావేరు: సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డికు ప్రజలు అండగా నిలవాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. వేణుగోపాలపురం, నాగంపాలెం గ్రామాల్లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు వివరించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలన్న ఉద్దేశంతో జగనన్న నవరత్నాలు పేరుతో సంక్షేమ పథకాలు మంజూరు చేసి వలంటీర్ల ద్వారా ఇంటికే అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.సురేష్‌కుమార్, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, గుమడాం ఉప సర్పంచ్ దురగాసి ధర్మారావు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు షేక్‌చాన్ బాషా, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, ఎఫ్ఎస్‌సీఎస్ మాజీ అధ్యక్షుడు బొంతు సూర్యనారాయణ, ఏపీ అర్బన్ ఫైనాన్సు కార్పొరేషన్ డైరెక్టర్ కింతలి రమేష్‌బాబు, పీఆర్, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు ఎల్.అప్పన్న, కె.అప్పలనాయుడు, బి.శివబాబు, వెటర్నరీ డాక్టర్ జి.లావణ్య, ఏపీఎం ఎం.మాధవీలత, ఏపీఓ ఆర్.సత్యవతి, మహిళా అధ్యక్షురాలు ఎం.విజయలక్ష్మి, నాయకులు జగ్గురోతు తవిటినాయుడు, ముప్పిడి శ్రీరాములు, రేగిడి లక్ష్మణరావు, గొర్లె సూరిబాబు, జగ్గురోతు రాము, నాగం కనకరాజు, వాల్లే సూర్యనారాయణ, దురగాసి సత్యం, వాల్లే రమణ, జగ్గురోతు నారాయణరావు, ముక్కు సూరి, జగ్గురోతు రామారావు, కొర్రాన సూరిరాములు, దురగాసి సత్యనారాయణ, బోనేల రవి, ఇజ్జురోతు ఉగాది, కెల్ల రామునాయుడు, ముప్పిడి అమర్‌నాథ్, యాలాల శిమ్మారావు, జగ్గురోతు జగదీష్ పాల్గొన్నారు.

ఆర్టీసీ కాంప్లెక్స్‌లో సీసీ కెమెరాల ఏర్పాటు



సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న ఆర్టీసీ అధికారులు

శ్రీకాకుళం అర్బన్: జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు జిల్లా ప్రజారవాణా అధికారి ఎ.విజయ్‌కుమార్ తెలిపారు. పోలీసులు, ఆర్టీసీ సంయుక్త సౌజన్యంతో శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను డీపీటీఓ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంప్లెక్స్ పరిసరాల్లో మొబైల్ ఫోన్ల దొంగతనాలు, పిక్‌పాకెట్లు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుచున్నాయని, వీటి పరిశీలనకు నిఘా కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో ఉన్నవి పాడైపోవడంతో కొత్త కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో శ్రీకాకుళం 1, 2 డిపో మేనేజర్లు కె.మాధవ్, కె.ఎస్.అర్.శర్మ, అసిస్టెంట్ మేనేజర్లు వి.రమేష్, ఎ.గంగరాజు, ఇన్‌చార్జ్ బస్ స్టేషన్ మేనేజర్ ఎల్ఎస్ నాయుడు, ఎంపీ రావు, ఎం.హాటకేశం, కె.సుమన్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి దృష్టికి చల్లయ్యమ్మ అగ్రహారం పాఠశాల సమస్య



మంత్రి బొత్స సత్యనారాయణకు వినతిపత్రం అందజేసిన నాయకులు

లావేరు: మండలంలోని మురపాక పంచాయతీ చల్లయ్యమ్మ అగ్రహారం పాఠశాల సమస్యపై వైఎస్సార్ సీపీ బూత్ కమిటీ మాజీ మండల కన్వీనర్ లుకలాపు అప్పలనాయుడు, నాయకుడు తేనేల సురేష్‌కుమార్, కొత్తకోట మాజీ సర్పంచ్ శివాంగం నాగరాజు తదితరులు శనివారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణను విజయవాడలో అతని కార్యాలయంలో కలిశారు. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని, వెంటనే భవనాలు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. మంత్రి వెంటనే స్పందించి పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌కు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారని అప్పలనాయుడు తెలిపారు. వారితో పాటు నాయకులు పతివాడ గురునాయుడు, వాసు ఉన్నారు.

యువ టూరిజం క్లబ్ ఏర్పాటు



యువ టూరిజం క్లబ్ విద్యార్థినులతో జిల్లా పర్యాటక అధికారి నారాయణరావు

శ్రీకాకుళం న్యూకాలనీ:

జిల్లాలో ఎన్నో ఆకర్షణీయ పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, వాటిని అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని జిల్లా పర్యాటక అధికారి ఎన్.నారాయణరావు అన్నారు. శ్రీకాకుళంలోని కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం యువ టూరిజం క్లబ్ ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.శివశంకర్, టూరిజం కౌన్సిల్ సభ్యులు డాక్టర్ యార్లగడ్డ గీతా శ్రీకాంత్, సెట్‌శ్రీ సీఈఓ ఎల్.నాయుడు, అప్పలనాయుడు, సంతోష్ దూసి, శ్రీనివాసులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ



జస్టిస్ భానుమతికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్పీ రాధిక

శ్రీకాకుళం క్రైమ్ : జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, శ్రీకాకుళం జిల్లా పోర్ట్‌ఫోలియో (అడ్మినిస్ట్రేటివ్) జడ్జి బి.ఎస్.భానుమతిని ఎస్పీ జి.ఆర్.రాధిక నగరంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లా న్యాయాధికారులకు జరిగే పిరియాడికల్ కాన్ఫరెన్సులో భాగంగా న్యాయమూర్తి జిల్లాకు వచ్చారు.

ఆదిత్యుని సన్నిధిలో హైకోర్టు జడ్జి



జస్టిస్ భానుమతికి జ్ఞాపిక అందజేస్తున్న ఈఓ

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.ఎస్.భానుమతి శనివారం ఉదయం దర్శించుకున్నారు. ఈమెకు ఆలయ సంప్రదాయం ప్రకారం ఈఓ వి.హరిసూర్యప్రకాష్, ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మలు పూర్ణకుంభ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా, ప్రోటోకాల్ సిబ్బంది, ఆలయ సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

యాజమాన్యంపై ఫిర్యాదు

శ్రీకాకుళం: రిమ్స్ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు చెందిన పీఎఫ్ సొమ్మును రెండేళ్లుగా చెల్లించడం లేదని, డెత్ క్లెయిమ్ క్లియర్ చేయడం లేదని పారిశుద్ధ్య కార్మికులు, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ అన్నారు. ఈ మేరకు ఏ-1 ఫెసిలిటీ అండ్ ప్రాపర్టీ మేనేజర్స్(ముంబై)యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని శనివారం రిమ్స్ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రిమ్స్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి దమ్ము సింహాచలం, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.గణేష్, కార్మికులు పాల్గొన్నారు.

కంఠ వేణుకు అభినందనలు

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఆలిండియా దళిత రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు కంఠ వేణుకు ఇటీవల గౌరవ డాక్టరేట్ లభించడంపై కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ అభినందించారు. ఎస్సీ, ఎస్టీ, అత్యాచార నిరోధక చట్టం, అట్రాసిటీ కేసులపై జిల్లా విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా వేణును కలెక్టర్ సన్మానించారు. కార్యక్రమంలో ఎస్పీ జి.ఆర్.రాధిక, అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, డీఎస్పీ వై.శృతి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, ఆర్డీఓ బి.శాంతి, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్.గడ్డెమ్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స'లక్ష్మ'ణ అర్చన



శ్రీకాకుళంలోని నానుబాలవీధిలో గల శ్రీవిజయ దుర్గ అమ్మవారికి ఆ ఆలయ అర్చకులు లక్ష జాజులతో శనివారం అర్చన చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

–శ్రీకాకుళం అర్బన్

పద్మావతికి నటగాన మంజరి బిరుదు



కె.వి.పద్మావతి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: ప్రముఖ పౌరాణిక నాటక కళాకారిణి కె.వి.పద్మావతికి శ్రీకాకుళ రంగస్థల కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో నటగాన మంజరి బిరుదును ప్రదానం చేశారు. శ్రీకాకుళంలోని బాపూజీ కళామందిరంలో శనివారం శ్రీకాకుళ రంగస్థల కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో 283వ నెలవారీ సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమాఖ్య ఆర్థిక సలహాదారు బి.ఎ.మోహనరావు, స్నేహితుల సౌజన్యంతో అరకిలో వెండితో తయారు చేసిన రజిత మకుటాన్ని పద్మావతికి బహూకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి మాట్లాడుతూ పౌరాణిక కళాకారిణిగా రాణించడం గొప్ప విషయమన్నారు. అనంతరం ప్రదర్శించిన రామాంజనేయ యుద్ధం, కురుక్షత్రం(పాండవసీను), గయోపాఖ్యానం(యుద్ధసీను), సత్యహరిశ్చంద్ర(వారణాసి సీను నుంచి) ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో రంగస్థల కళాకారుల సమాఖ్య ప్రతినిధులు రామలింగస్వామి, పన్నాల నరసింహమూర్తి, రామచంద్రదేవ్, చిట్టి వెంకటరావు, పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్ యంత్రం ప్రారంభం



సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్ యంత్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

శ్రీకాకుళం కల్చరల్: ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ పిలుపునిచ్చారు. ప్రపంచ తలసేమియా నివారణ దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ బ్లడ్ బ్యాంకు ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్ యంత్రాన్ని ఆవిష్కరించి జిల్లా వాసులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్‌క్రాస్ సేవల్లో శ్రీకాకుళం జిల్లాకు మొదటి స్థానం రావడం ఆనందంగా ఉందన్నారు. సింగిల్ డోనర్ అందించిన ప్లేట్ లెట్లు అతి తక్కువ సమయంలో రోగులకు అందచేయనున్నట్లు తెలిపారు. రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, వైస్ చైర్మన్ డాక్టర్ పి.సుధీర్‌వారి బృందం సభ్యులు, వలంటీర్లు అన్ని మండలాల్లో వలంటీర్ల సహకారంతో మరిన్ని సేవలు అందించాలని కోరారు. ఇచ్ఛాపురం ఉద్దానం ప్రాంతంలో ఐఆర్‌సీఎస్ బ్లడ్‌బ్యాంకు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రెడ్‌క్రాస్ చైర్మెన్ జగన్మోహనరావు మాట్లాడుతూ జిల్లాకు అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 8న కలెక్టర్‌కు సన్మానిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తల సేమియా బాధితులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ బి.మీనాక్షి, డిప్యూటీ డీఎంహెచ్ఓ అనూరాధ, డాక్టర్ కె.సుధీర్, డీపీఆర్ఓ కె.బాలమాన్‌సింగ్, డాక్టర్ నిక్కు అప్పన్న, ఏపీఎం ఎస్ఐడీసీ ఈఈ బి.ఎస్.ప్రసాద్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు కె.సత్యనారాయణ, పి.చైతన్య, సతీష్, రక్తదాతలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించరేం?



సమావేశంలో అధికారులను నిలదీస్తున్న సర్పంచులు, ఎంపీటీసీలు

జి.సిగడాం : సమస్యలు పరిష్కరించాలని ఎన్నిసార్లు విన్నవించుకున్నా అధికారుల్లో చలనం రావడం లేదని, బిల్లుల చెల్లింపులో అలసత్వం వహిస్తున్నారని, అంగన్‌వాడీ భవనాలు లేక చిన్నారులు, కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారని, వీధికుక్కలను తక్షణమే నిర్మూలించాలని నాగులవలస, పాలఖండ్యాం సర్పంచులు బత్తుల స్వాతి, దారబోయిన రెయిమ్మ, బగాది అప్పలనాయుడు, అల్లు జోగినాయుడు, మహదాస్య చిన్నారావు, తిరుమరెడ్డి వెంకటరావు నిలదీశారు. శనివారం జి.సిగడాం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మీసాల సత్యవతి అధ్యక్షతన ఎంపీడీఓ ఎస్.శ్రీనివాసరావు నేతృత్వంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ మీసాల సాధ్వీమణి, తోలేటి వెంకటరావు, మక్క శ్రీలత, గేదెల వరలక్ష్మి, తిరుమరెడ్డి విజయలక్ష్మి, బూటు దమయంతి, కుదిరెల్ల సూజాత, వడిశ మహేశ్వరావు, కంది రమాదేవి, తొత్తడి రామారావు, బూరాడ శ్రీదేవి, వ్యవసాయాధికారి వై.శారద, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యులు కాయల రమణ, తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, వైద్యులు యశ్వంత్, యు.సుమన్, సీడీపీఓ డోల పాపినాయుడు, ఏఈఈలు ఎం.రమేష్, బగాది భాగ్యలక్ష్మి, కె.తిరుపతిరావు, ఎంఈఓ అరసాడ రవి పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ఎమ్మెల్యే కిరణ్‌ను సత్కరిస్తున్న ఎఫ్ఎస్‌సీఎస్ అధ్యక్షుడు రమణ

రణస్థలం: జగనన్న ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఇటీవల రణస్థలం రైతు సేవా సహకార సంఘం అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేసిన కిల్లారి రమణ శనివారం రణస్థలంలో ఎమ్మెల్యేను కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంట పొలంలో ఉంటుండగానే రైతు భరోసా ద్వారా పంట కొనుగోలు ప్రక్రియ చేస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమేనన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాంను సత్కరించారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొర్లె శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కిల్లారి సూర్యనారాయణ, సన్యాసినాయుడు, లంక పాపారావు, బోర సత్యం, లంక అసిరినాయుడు, నొడగల సూరి, లంక సీతంనాయుడు, రెడ్డి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సుజలధార నీరు అందించాలని వినతి

జి.సిగడాం: మండల కేంద్రంలోని పట్టుశాలి వీధి వాసులకు సుజలధార ద్వారా తాగునీరు అందించాలని స్థానికులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఎంపీపీ మీసాల సత్యవతి, జెడ్పీటీసీ కాయల రమణలకు వినతిపత్రాలు అందించారు. జి.సిగడాం గ్రామానికి నీరు వచ్చినా తమ వీధులకు నీరు రావడం లేదని వాపోయారు.